సైదాపూర్: ఎక్లాస్‌పూర్‌లో పూజలు చేస్తున్న సర్పంచ్, భక్తులు. జమ్మికుంట: అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు

ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

హుజూరాబాద్‌టౌన్: అన్నదానంలో పాల్గొన్న భక్తులు, చండీ హోమం నిర్వహిస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్, నాగార్జున డెయిరీ చైర్మన్, వ్యాపారి విజయకుమార్

హుజూరాబాద్‌టౌన్: సరస్వతీదేవీగా అమ్మవారు

హుజూరాబాద్‌టౌన్: పూజలు చేస్తున్న భక్తులు

సైదాపూర్, అక్టోబర్ 20: మండలకేంద్రంతో పాటు ఘన్‌పూర్, రాయికల్, ఆకునూర్, వెంకటేశ్వర్లపల్లి, దుద్దనపల్లి, ఎక్లాస్‌పూర్ తదితర గ్రామాల్లో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా 6వ రోజు శుక్రవారం అమ్మవారికి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ కొత్త రాజిరెడ్డి, భక్తులు దర్శించుకున్నారు.

శ్రీమహాలక్ష్మి అవతారంలో దుర్గామాత

జమ్మికుంట, అక్టోబర్ 20: పట్టణంలో శరన్నవరాత్రోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. శుక్రవారం అమ్మవారు శ్రీమహాలక్ష్మీ అవతారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు దుర్గామాతకు ప్రత్యేక పూజలు, హోమాలు చేశారు. అనంతరం మహా అన్నదానం చేశారు.

లక్ష్మీచెన్నకేశవస్వామికి వడ్డాణం అందజేత

మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలోగల శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయ మూలవిరాట్‌కు 250 గ్రాముల వెండితో చేయించిన వడ్డాణంను గోదావరిఖనికి చెందిన భక్తులు విజయ-శంకర్ అందజేశారు. దాతలకు ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు అందించారు. ఇక్కడ అర్చకులు ప్రవీణ్‌కుమార్, ఫణిశర్మ, విజయ్, గురుస్వాములు భాస్కర్, రాజేందర్, మహేందర్, ఐలేశ్, సంపత్, తిరుపతి ఉన్నారు.

సరస్వతీ మాతగా అమ్మవారు

హుజూరాబాద్‌టౌన్, అక్టోబర్ 20: శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఆరో రోజు శుక్రవారం అమ్మవారు సరస్వతీమాతగా దర్శనమిచ్చారు. పట్టణంలోని శ్రీ వాసవీకన్యకా పరమేశ్వరి, శ్రీ సంతోషి మాత సహిత అయ్యప్పస్వామి, పాటిమీది సరస్వతీ దేవి సహిత ఆంజనేయస్వామి దేవాలయం వద్ద అమ్మవారు మూల నక్షత్ర సరస్వతీదేవి మాతగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. దేవాలయాల అభివృద్ధి కమిటీ నాయకులు, సభ్యులు, పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

చండీ హోమం, మహాఅన్నదానం

హుజూరాబాద్ పట్టణంలోని శివ రామాలయం వద్ద ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద కాట్రపల్లి విశ్వనాథ్‌శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం చండీ హోమం నిర్వహించారు. హుజూరాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయకుమార్, నాగార్జున డెయిరీ చైర్మన్ పుల్లూరి ప్రభాకర్‌రావు, ప్రముఖ బట్టల వ్యాపారి రాగి విజయకుమార్ దంపతులు పాల్గొన్నారు. హోమం అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇక్కడ మున్సిపల్ చైర్పర్సన్ గందె రాధిక, కుటుంబ సభ్యులు, కౌన్సిలర్లు, శివ రామాలయ దేవాలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని శివాజీనగర్‌లో మహాఅన్నదానం నిర్వహించారు. రాత్రి ఆర్కెస్ట్రా, భజనలు ఏర్పాటు చేశారు. హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ భూసారపు బాపురావు, శివాజీ యూత్ నాయకులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఏర్పాట్ల పరిశీలన

జమ్మికుంట, అక్టోబర్ 20: పట్టణంలోని ఆబాది జమ్మికుంట, జమ్మికుంట తదితర ఏరియాల్లో బతుకమ్మ ఏర్పాట్లను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సద్దుల బతుకమ్మ కోసం మున్సిపల్ పరిధిలో అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. మహిళలకు ఇబ్బంది లేకుండా సిబ్బంది పనిచేస్తున్నారని చెప్పారు. పండుగను గొప్పగా నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. మున్సిపల్, రెవెన్యూ అధికారులు, కౌన్సిలర్లు, సిబ్బంది ఉన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్

మండలి విప్ పాడి కౌశిక్ రెడ్డి సతీమణి శాలిని

బీఆర్ఎస్‌తోనే సమగ్రాభివృద్ధి

జమ్మికుంట, అక్టోబర్ 20: బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని హుజూరాబాద్ నియోజకవర్గ అభ్యర్థి, మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి సతీమణి శాలినీరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సద్దుల బతుకమ్మను పురస్కరించుకుని పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద గునుగు, తంగేడు, బంతి, చామంతి తదితర తీరొక్క పూలు కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా వ్యాపారులు, మహిళలతో మాట్లాడారు. తెలంగాణ ఆడపడుచుల బతుకమ్మ పండుగను గొప్పగా జరుపుకోవాలని సూచించారు. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ.. రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్‌గా నిలిపిన సీఎం కేసీఆర్‌కు మద్దతివ్వాలని పిలుపునిచ్చారు. హుజూరాబాద్ గడ్డపై గులాబీ జెండా ఎగురవేసి పాడి కౌశిక్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా శాలినికి పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, కేక్ కట్ చేయించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఇక్కడ జమ్మికుంట కౌన్సిలర్లు లావణ్య, దీప్తి, విజయలక్ష్మి, భాస్కర్, నాయకులు ఉన్నారు.

పూలు కొనుగోలు చేస్తున్న విప్ పాడి కౌశిక్‌రెడ్డి సతీమణి శాలినీరెడ్డి

మోటర్ ఫీల్డ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

మోటర్ ఫీల్డ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ నాయకులు

హుజూరాబాద్‌టౌన్, అక్టోబర్ 20: హుజూరాబాద్ మోటర్ ఫీల్డ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కేసీఆర్ ఆటోనగర్ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షుడు వెంపటి సదానందం తెలిపారు. శుక్రవారం స్థానిక బీఎస్ఆర్ గార్డెన్‌లో అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి కేసీఆర్ ఆటోనగర్ అభివృద్ధి కమిటీని ఎన్నుకున్నామన్నారు. గౌరవాధ్యక్షుడిగా ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి, కమిటీ సభ్యులుగా వెంపటి సదానందం, కన్నెబోయిన మహేందర్, గజ్జి సమ్మయ్య, నలుబాల నవీన్‌కుమార్, దండ ప్రభాకర్‌రెడ్డి, కొండపర్తి వీరాచారి, పోలోజు అశోక్, సజ్జనపు శ్రీనివాస్, కొయ్యడ శ్రీనివాస్, జంగోని స్వామి, విష్ణు, బాసూరి సాంబయ్య, కందుకూరి సంపత్, ఎండీ యాకూబ్‌హుస్సేన్, ఎస్‌కే అహ్మద్, వల్పిరెడ్డి రమేశ్, సింగిరెడ్డి తిరుమల్‌రెడ్డి, బెజ్జంకి సురేశ్, ఎండీ సలాహొద్దీన్, టీ శ్రీనివాస్, ఆలేటి శ్రీనివాస్‌ను వివిధ విభాగాల నుంచి ఎన్నుకున్నారని వెల్లడించారు. అనంతరం కౌశిక్‌రెడ్డిని కలువగా అసోసియేషన్ అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

సిరిసేడులో రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యుడు కల్యాణ్

ఇల్లందకుంట, అక్టోబర్ 20: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యుడు కల్యాణ్ సూచించారు. శుక్రవారం సిరిసేడు గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యాధులు వచ్చినప్పుడు దవాఖానకు వస్తే ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులను అందజేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చినట్లు వెల్లడించారు. ఇక్కడ వైద్య సిబ్బంది, ప్రజలు ఉన్నారు.

కాటన్ క్వింటాల్ @రూ.7150

జమ్మికుంట, అక్టోబర్ 20: జమ్మికుంట కాటన్ మార్కెట్ యార్డులో శుక్రవారం పత్తి క్వింటాల్ గరిష్ట ధర రూ.7150 పలికింది. వాహనాల్లో రైతులు పాత కాటన్ విడిపత్తి 368 క్వింటాల్స్ తెచ్చారు. మోడల్ ధర రూ.7100, కనిష్ట ధర రూ.7వేలుగా నమోదైంది. కొత్త కాటన్ విడిపత్తి గరిష్ట ధర రూ.6850, మోడల్ ధర రూ.6800, కనిష్ట ధర రూ.6600 పలికింది. సంచుల్లో వచ్చిన పత్తికి గరిష్ట ధర రూ.6500, మోడల్ ధర రూ.6300, కనిష్ట ధర రూ.6200తో వ్యాపారులు కొనుగోలు చేశారు.

మార్కెట్ యార్డుకు సెలవులు

నేటి నుంచి బుధవారం వరకు నాలుగు రోజులపాటు మార్కెట్ యార్డుకు సెలవులని, రైతులు తమ ఉత్పత్తులను మార్కెట్‌కు తీసుకురాకూడదని కార్యదర్శి జీ రెడ్డినాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం మార్కెట్ పునఃప్రారంభమవుతుందని పేర్కొన్నారు. మార్కెట్ బంద్ విషయాన్ని రైతులు గమనించాలని సూచించారు.

మండల అడహాక్ కమిటీ ఎన్నిక

వీణవంక, అక్టోబర్ 20: పీవీ హుజూరాబాద్ జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో మండల అడహాక్ కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా మర్రి స్వామి యాదవ్, కో కన్వీనర్లుగా పులి ప్రకాశ్, అంబాల మధునయ్య, దాసారపు లక్ష్మణ్, చిన్నవేణి కుమార్ యాదవ్, చదువు మహేందర్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు జేఏసీ కన్వీనర్ భీమోజ్ సదానందం తెలిపారు. జేఏసీ నాయకులు పలకల ఈశ్వర్‌రెడ్డి, పొడిశెట్టి వెంకట్రాజం, మోరె సతీశ్, రుద్రారపు రవితేజ, మహ్మద్ రఫీ, పరకాల రమేశ్, ఈదులకంటి రవీందర్‌రెడ్డి, గెల్లు మల్లయ్య యాదవ్, దాసారపు శ్యామ్, గాజుల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అదుపు తప్పి అటో బోల్తా

హుజూరాబాద్ రూరల్, అక్టోబర్ 20: మండలంలోని సింగాపూర్ శివారులోని కరీంనగర్-వరంగల్ ప్రధాన రహదారిపై శుక్రవారం ప్రమాదవశాత్తు అదుపుతప్పి ఓ ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో శంకరపట్నం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన అటో డ్రైవర్ సతీశ్‌కు తీవ్ర గాయాలు కాగా 108 వాహనంలో ప్రభుత్వ దవాఖానకు తరలించారు.